## ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం

పాలమూరు/మహబూబ్‌నగర్ అర్బన్, మే 8 :ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మ హబూబ్‌నగర్ రూరల్ మండ లం పోతన్‌పల్లి, కోటకదిర, వెంకటాపూర్, మాచన్‌పల్లితండా, రేగడిగడ్డతండాలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నారని, జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశముందన్నారు. ఈ మట్టిలో పుట్టిన వారు ఎవ్వరైనా ఇచ్చి న మాట తప్పరని, రైతులకు పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతుబంధు వేశామని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం అలాగే జిల్లా కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి రూ.లక్ష కోట్లు మంజూరు కు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**కాంగ్రెస్‌కు ఓటు వేయాలి..**

హన్వాడ, మే 8 : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా హన్వాడలో ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కోరారు. అనంతరం ఆయా పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

## దేవుళ్ల పేరిట రాజకీయం చేయొద్దు : ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, మే 8: కాంగ్రెస్, బీజేపీ నాయకులు దేవుళ్ల పేరుతో రాజకీయం చేయడాన్ని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాయపల్లి, దేవరకద్ర, గోపన్‌పల్లి, డోకూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు, నాయకులు ఉన్నారు.

**చిన్నచింతకుంట మండలంలో..**

దేవరకద్రరూరల్(చిన్నచింతకుంట), మే 8: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణలోఅభివృద్ధి జరుగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం సీతారాంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి చల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, మే 8 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని చర్లపల్లి, నసరుల్లాబాద్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

## సీఎం దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట, మే 8 : ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవతలపై చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వీహెచ్‌పీ మాజీ అధ్యక్షుడు కాంబ్లే, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. బుధవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ దేవతలపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని, బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాఘవేంద్ర, నగర కన్వీనర్, నాయకులు పాల్గొన్నారు.


**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**


# బెదిరింపులకు భయపడేది లేదు

- పరిపాలన చేతగాక వ్యక్తిగత విమర్శలు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నేరడగంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

మక్తల్ టౌన్ మే 8 : ఉద్యమం నుం చి పుట్టుకొచ్చిన పార్టీ బీఆర్‌ఎస్ అని, ఉడుత బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మరికల్ మండలం జిన్నారంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హా జరై మాట్లాడారు. గ్రామాల పరిధిలో నిర్మించిన ఇథనాల్ కంపెనీ యజమాన్యం రైతులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలపై పెడుతున్న కేసులకు వెనుకడుగు వేసేది లేదన్నారు. రైతుల పక్షాన నిలిచిపోరాటం చేయాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి ఎంపీగా మన్నెను మరోసారి గెలిపించాలని కోరారు. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని విస్మరించి పరిపాలన చేతగాక వ్యక్తిగత విమర్శలతో పబ్బం గడుపుతున్నదని విమర్శించారు. నాలుగు నెలల్లోనే పాలమూరును ఎడారి చేశారని, మరోసారి నమ్మి ఓటేస్తే తెలంగాణను నట్టేట ముంచడం ఖాయమన్నారు. పదేండ్ల అభివృద్ధి, నాలుగు నెలల కష్టాలు ప్రజల కళ్ల ముందు కనబడుతుందని, ఆలోచించి ఓటు వేయాలన్నారు.

**రైతులకు నష్టం జరిగితే సహించం..**

మరికల్ మండలంలో నిర్మించిన ఇథనాల్ కంపెనీకి, బీఆర్ ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని, రైతులకు ఇబ్బందులు కలిగితే సహించేది లేదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జిన్నారం, కన్మనూరు, చిత్తనూరు, గుడేగాన్ తండా గ్రామాల పరిసర ప్రాంతంలో నిర్మించిన ఇథనాల్ కంపెనీకి నిర్మాణ అనుమతులు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. కంపెనీ నుంచి రైతులకు నష్టం వాటిల్లితే రైతుల పక్షాన ముందుండి పోరాడుతానని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇథనాల్ కంపెనీకి బీఆర్‌ఎస్ అనుమతిచ్చిందని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు తెలిపారు. ప్రజలు మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోయారని, మరోసారి ఇలాంటి అసత్యాలను నమ్మి మోసపోవద్దని కోరారు. గతంలో ఆరోపణలు చేసిన వారు అధికారంలోకి వచ్చి 5నెలలైనా ఎందుకు కంపెనీపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి కులాలు, మతాలతో రాజకీయం చేస్తూ కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ అభివృద్ధిని మరిచాయన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

**చిట్టెం సమక్షంలో చేరికలు..**

మక్తల్ కౌన్సిలర్ రాములు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి చిట్టెం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎండీ సలీం, పట్టణాధ్యక్షుడు చిన్న హన్మంతు, బీఆర్‌ఎస్ నాయకులు శంకర్, రాఘవేందర్

**కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరిక..**

మాగనూరు, మే 8 : మండలంలోని నేరేడుగంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 39 మంది నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. వీరికి చిట్టెం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి సలీం, మాగనూరు మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మక్తల్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహగౌడ్, అనంత్‌రెడ్డి మాజీ సర్పంచ్ ఉసేనప్ప, ఈశ్వర్, జమీల్ పాల్గొన్నారు.

## ఎంపీగా మన్నెను గెలిపించుకుందాం : మాజీ ఎమ్మెల్యే ఆల



గాజులపేటలో మాట్లాడుతున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, మే 8: మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు ఎంపీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాల ని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. మూసాపేట మండలంలోని పోల్కంపల్లి, చక్రాపూర్, నిజాలపూర్, జానంపేట, వేముల గ్రామాలతో పాటు మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని గాజులపేటలో మాజీ ఎమ్మెల్యే ఆల కారుగుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈనెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తును భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, పార్టీతో పాటు తాను ఎప్పటికీ అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీ సీ ఇంద్రయ్యసాగర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, పోల్కంపల్లి సింగిల్‌విండో చై ర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రశేఖర్, చుక్కల శేఖర్, వెంకటయ్య, రఘురాములు, శివరాములు, రఘుపతిరెడ్డి, రవీందర్‌గౌడ్, పెద్దబాలన్న, నత్త ఆంజనేయులు, అనిల్‌కుమార్‌రెడ్డి, రాజు, జమీర్ పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

భూత్పూర్, మే 8: మండలంలోని తాటిపర్తిలో బీఆర్‌ఎస్ కార్యకర్త నరేశ్‌గౌడ్ రోడ్డు మంగళవారం ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలియడం తో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని ఇద్దరు పిల్లలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పుర చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, ఫసియొద్దిన్, వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మురళీధర్ గౌడ్, వెంకట్రాములు ఉన్నారు.

## నాలుగు నెలల్లో పాలమూరును ఆగంజేసింద్రు



భూత్పూర్‌లో ప్రచారంలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, మే 8: నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో పాలమూరును ఆగమాగం చేశారని మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ముమ్మరంగా నిర్వహించారు.

**మూసాపేట మండలంలో..**

మూసాపేట(అడ్డాకుల), మే 8: అభివృద్ధి కావాలా.. అబద్ధపు మాటలు కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలంలోని గుడిబండ, రాచాల తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో జెడ్పీటీసీ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

**మన్నెను గెలిపించుకుందాం**

దేవరకద్ర, మే 8: బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకద్ర మండలాధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాలరాజు, పురేందర్‌గౌడ్, బాలరాజు, జగన్, అంబేద్కర్, మెకానిక్ ఆంజనేయులు, యాదయ్య ఉన్నారు.

**కౌకుంట్లలో..**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల) మే 8: కౌకుంట్ల లో బుధవారం గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**మిడ్జిల్ మండలంలో..**

మిడ్జిల్, మే 8 : బీఆర్‌ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. బుధవారం మండలంలోని వస్పుల్, మంగళిగడ్డ తండా, రాణిపేట, బోయిన్‌పల్లి, మల్లాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుధాబాల్‌రెడ్డి, జంగిరెడ్డి, బాలు, శ్రీనివాస్‌గుప్త, మధుసూదన్ రెడ్డి, బంగారు, భీమ్‌రాజు, నవీనాచారి, మతీన్, చెన్నయ్య, జగన్‌గౌడ్, గోపాల్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మండలంలో..**

కృష్ణ, మే 8 : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు బుధవారం మండల కేంద్రంతోపాటు గుడెబల్లూర్, కుసుమూర్తి, ఐనాపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు శివరాజ్‌పాటీల్, మోనేశ్, అమరేశ్, శంకర్‌నాయక్, చెన్నయ్యగౌడ్, కృష్ణ, సంతోష్, సురేశ్, శివప్ప, వెంకటేశ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మండలంలో..**

మరికల్, మే 8 : మండలంలోని పెద్దచింతకుంట, మరికల్, పూసల్‌పాడ్, జిన్నారం, ఎల్లిగండ్ల గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్, రామస్వామి, బసంత్, నర్సింహులు, వైస్ ఎంపీపీ రవికుమార్, శ్రీనివాసులు, మతీన్, జగదీశ్, కృష్ణయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్ మండలంలో..**

మహ్మదాబాద్/గండీడ్, మే 8 : చేవేళ్ల పార్లమెంట్ నుంచి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని బుధవారం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో చిన్నాయిపల్లి, మంగంపేట్ తండాల్లో ప్రచారం చేశారు. అనంతరం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. అలాగే గండీడ్ మండలంలోని వెన్నాచేడ్, పెద్దవార్వల్, చి న్నవార్వల్, రుసుంపల్లి, కొంరెడ్డిపల్లి, పగిడ్యాల్, బల్సుర్‌గొండ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, భీమయ్య, వెంకట్రాములు, పలువురు పాల్గొన్నారు.

**రాజాపూర్ మండలంలో..**

రాజాపూర్, మే 8 : బీఆర్‌ఎస్ యూత్‌వింగ్, కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో మండలంలోని రంగారెడ్డిగూడ, రాజాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఎంపీపీ నర్సింహులు, రమేశ్‌నాయక్, ముస్తఫా, శేఖర్, శ్రీనివాస్, యాదగిరి, విజయ్ పాల్గొన్నారు.

**నారాయణపేట మండలంలో..**

నారాయణపేట రూరల్, మే 8 : మండలంలోని శేర్నపల్లి, ఊటకుంటతండా, కోటకొండ, సింగారం, అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, జిలాల్‌పూర్, కొల్లంపల్లి, జాజాపూర్‌తోపాటు తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుండప్ప, రాంచందర్, నర్సింహులు, చెన్నప్ప, నర్సింహులు, ఆరీఫ్, వెంకటప్ప, అలీశేర్, జావిద్ పాల్గొన్నారు.

**నవాబ్‌పేట మండలంలో..**

నవాబ్‌పేట, మే 8 : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా బుధవారం ఎంపీ సతీమణి గీతారెడ్డి దాయపంతులపల్లి, కొండాపూర్, హజిలాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంత య్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహులు, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, మా జీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ ఎంపీపీ శీనయ్య పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌ను ఆదరించండి**

పాలమూరు, మే 8 :జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ రూరల్ మండలంలోని జమిస్తాపూర్, బొక్కలోనిపల్లి, మాచన్‌పల్లిలో పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మొగులయ్య, రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మల్లికార్జున్‌రెడ్డి, రాంచంద్రయ్య, యుగేందర్‌రెడ్డి, మమత, నరేశ్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి విద్యార్థి మృతి

మద్దూర్ (కొత్తపల్లి), మే 8 : గుండుమాల్‌కు చెందిన ముదిరెడ్డిపల్లి శివకుమార్(20) కేశపోల్ల కృష్ణ వ్యవసాయ పొలం వద్ద ట్రాక్టర్‌ను నేర్చుకునేందుకు ప్రయత్నిస్తుండగా, అదుపు తప్పి బోల్తాపడగా, శివకుమార్ అక్కడికక్కడే మృతిచెందా డు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పదేండ్లలోనే రాష్ట్రం సుభిక్షం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి

పదేండ్లలో కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షమైందని, పదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేసినట్లు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి చెప్పా రు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి మరోసా రి తనను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీగా గెలిపిస్తే పాలమూరు సమస్యలపై పార్లమెంట్‌లో పోరాడేందుకు అవకాశముంటుందన్నారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వైఫల్యాలను ఎండగడుతామన్నారు. ఒక్క గ్యారెంటీని అమలు చేసి మిగిలిన ఐదు గ్యారెంటీలు ఊసే లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా రామమందిరం పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ సర్కారులో రెండు భారీ ప్రాజెక్టులు కడితే వాటికి జాతీయ హోదా ఇవ్వకుండా తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరానికి కేంద్రం నిధులు ఇచ్చి తెలంగాణపై వివక్ష చూపిందన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, నర్వ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసకారి కాంగ్రెస్‌ను తరమికొడుదాం

- బీఆర్‌ఎస్ పేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

ధన్వాడ, మే 8 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని, ప్రజలు మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి మోసపోరాదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హన్మన్‌పల్లి, కిష్టాపూర్, ధన్వాడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. పంటలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉండగా, కనీసం వారికి మద్దతుగా నిలిచే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదన్నారు. పదేండ్లు కేసీఆర్ సర్కారులో రైతులు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. అనంతరం కొండాపూర్‌లో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. రోజుకు రూ.350 ఇవ్వాలని, వంద రోజులు పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, కొండారెడ్డి, సునీల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బాలరాజు, భగవంతు, భీం రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కడపయ్య, గౌని శ్రీనివాసులు, సూర్యనాయక్, నర్సింములు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తో సంక్షేమ పాలన**

నారాయణపేట, మే 8 : బీఆర్‌ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమ పాలన అందిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారి, కూరగాయల మార్కెట్ వద్ద కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను హామీలపై నిలదీయాలన్నారు. మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటువేసి మరోసారి ఎంపీగా ఆశీర్వదించాలని కోరారు.

## కాంగ్రెస్ పాలనలో దేశం అధోగతి

నారాయణపేట టౌన్, మే 8 : కాంగ్రెస్ కుటుంబ పాలనతో అవినీతికి పాల్పడి దేశాన్ని అధోగతి పాలు చేశారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఎమ్మె ల్సీ ఈవీఎన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, పాండురెడ్డి, బంగారు శృతి, పవన్‌కుమార్, శ్రీనివాసులు ఉన్నారు.

## గర్భిణి ప్రాణాలు కాపాడిన శామ్యూల్స్ వైద్యులు




మాట్లాడుతున్న వైద్యులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 8 : మనస్తాపంతో పురుగుల మందు తాగిన మూడు నెలల గర్భిణి ప్రాణాలను కాపాడినట్లు డాక్టర్ వివేక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శామ్యూల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్సకు సంబంధించిన వివరాలను డాక్టర్ వివేక్ వెల్లడించారు. కర్ణాటకలోని కర్టార్ నెస్లీకి చెందిన రాజేశ్వరి మూడు నెలల గర్భవతి కాగా, క్షణికావేశంలో మోనోక్రాప్టోస్ అనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు నారాయణపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు హైదరాబాద్‌కి తీసుకెళ్లాలని సూచించగా, మహబూబ్‌నగర్‌లోని శామ్యూల్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌కి రెండు కిందట తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో కార్డియాలజీ డాక్టర్ ప్రణయ్, గైనాకాలజిస్టు డాక్టర్ నితీషా, ఐస్‌యూ డాక్టర్లు బాలరాజు, సలాం. వివేక్ పర్యవేక్షణలో చికిత్స అందించి తల్లీ, బిడ్డ ప్రాణాలను కాపాడా రు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో డాక్టర్ శ్యామ్యూల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యం అందిస్తున్నామని తెలిపారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**డాక్యుమెంట్ పోయినది**

చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు తండ్రి కాంతిరావ చారి, వృత్తి: లెక్చరర్ , వయస్సు 59 సం॥లు, ఇం.నెం. 3-5-144/ఎ/3, కుమ్మరివాడి వీధి, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా, నా యొక్క ఒరిజినర్ డాక్యుమెంట్ నంబర్ 7330/2006, ప్లాట్ నెం. 105, సర్వే నెం.54/ఎ గల డాక్యుమెంట్‌ను జిరాక్స్ తీయించుకొని వన్‌టౌన్ రోడ్ నుండి కుమ్మరివాడి వీధిలోని మా ఇంటికి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికినచో క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

**9985700101**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794